పెన్షన్లు బ్యాంక్ ఖాతాలకు చెలిస్తే లబ్దిదారులకు ఇబ్బందులు కావా...?

ఎండల్లో బ్యాంక్‌ల వద్ద వృద్ధులకు పడిగాపులు తప్పవా... ఎన్నికల కమిషన్ ఆలోచించాలి

విశాలాంధ్ర-కొత్తూరు : మే, జూన్ నెలలకు సంబంధించి సామాజిక పెన్షన్లు ను నేరుగా గాని ,ఒక వేళ లబ్ధిదారులకు బ్యాంక్‌లో అకౌంట్‌లు ఉంటే వారివారి అకాంట్‌లకు పెన్షన్ సొమ్ములు జమ చేయాలని ఎన్నికల కమీషన్ జిల్లా కలెక్టర్లను ఆదేశించింది వయో వృద్ధులకు పెన్షన్ల సొమ్మును బ్యాంక్. ఖాతాల్లో వేస్తే ఆ సొమ్మును తీసుకోవాలంటే ఈ మండుటెండల్లో ఆ వయోవృద్ధులు మండల కేంద్రాల్లోగాని ఇతర ప్రాంతాల్లో ఉన్న బ్యాంకుల దగ్గర గంటల తరబడి నిరీక్షణ తప్పదు. ఈ మండుటెండల్లో అవ్వాతాతలకు, వితంతువులకు, దివ్యాంగులకు గ్రామ సచివాలయల్లో పనిచేస్తున్న సిబ్బంది ద్వారా వచ్చే మే, జూన్ నెలల సామాజిక పెన్షన్లు సొమ్మును వారివారి ఇంటివద్దనే ఇచ్చే ఏర్పాట్లను చెయ్యడానికి ఎన్నికల కమిషన్ ఆలోచించాలని పలువురు కోరుతున్నారు.

నాటుసారాపై ఎస్.ఈ.బి అధికారులు దాడులు

విశాలాంధ్ర-మందస : మండలం కొండలోగాం పంచాయతీ తెంతులుగాం, దాలకాయి గ్రామాల శివారుల్లో ఎస్.ఈ.బి అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సోంపేట ఎస్.ఈ.బి ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడుల్లో 3100 లీటర్ల బెల్లపు ఊటలు, 100 లీటర్ల నాటుసారా, 30 కేజీల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వడదెబ్బకు వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-పలాస : మండలం బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన పొందర బలరాం (85) వడదెబ్బకు గురై మృతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యులు అందించిన వివరాల మేరకు బలరాంకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలున్నారని, పొందరల సుభాష్, పొందర దామోదర బ్రాహ్మణతర్లా గ్రామంలో నివాసముంటున్నారని తెలిపారు. చిన్న కుమారుడు పొందర దామోదర ఇంటి నుంచి అదే గ్రామంలో శివాలయం సమీపంలో నివాసముంటున్న పెద్ద కుమారుడు పొందర సుభాష్ ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఆదివారం ఉదయం బయలుదేరి వెల్లారని, సుభాష్ ఇంటికి వెళ్లకుండా సమీపంలో ఉన్న పంట భూముల వైపు వెళ్లి వడదెబ్బకు గురయ్యారని తెలిపారు. అయితే రెండు రోజుల గడుస్తున్న ఇద్దరు కుమారులు అన్నయ్య ఇంట్లో ఉన్నాడని తమ్ముడు, తమ్ముడు ఇంట్లో ఉన్నాడని అన్నయ్య అనుకుంటున్నారు. ఇదిలాఉండగా కేదారిపురం రైతులు తమ పొలాలు వైపు వస్తున్న సమయంలో చనిపోయిన పొందర బలరాంను చూసి ఆయన ఫోటోను సోషల్ మీడియాలో పెట్టగా మృతుడు కుటుంబ సభ్యులకు విషయం తెలిసింది. తీరా పంట పొలం వద్దకు వెళ్లి చూసే సరికి తన తండ్రి అని గుర్తించారు. అనంతరం గ్రామంలో అంత్యక్రియులు నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి సబ్‌స్టేషన్ కొరకు రాజపురం నుండి వేయనున్న ప్రత్యామ్నాయ 33 కేవీ లైన్ వైరింగ్ కొరకు మరియు లైన్కు దగ్గర్లో ఉన్న చెట్లు తొలగించు నిమిత్తం కవిటి టౌను ఫీడర్ మరియు 11 కేవీ భైరిపురం ఫీడర్ క్లీయరెన్స్ కారణంగా కవిటీ టౌను, రాజపురం, భైరిపురం, డీజీపుట్టుగ, నెలవంక, కపాసుకుద్ది పంచాయతీ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయింత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. వినియోగాదారులు సహకరించాలని విద్యుత్తు ఈఈ జి.ప్రసాద్, ఏఈ నేతాజీ తెలిపారు.

ఎన్నికల వ్యయంపై ప్రత్యేక దృష్టి సారించండి

- రికార్డుల నిర్వహణ పక్కగా ఉండాలి
- స్పష్టం చేసిన వ్యయ పరిశీలకుల బృందం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల రోజువారి ప్రచార వ్యయంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు అన్నారు. రోజు వారీ నివేదికలు పంపించడంలో రికార్డుల నిర్వహణలో పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం ప్రత్యేక వ్యయ పరిశీలకులు శరవణ కుమార్, కోమల్ జీత్ మీనా, నవీన్ కుమార్ సోనీలు జిల్లా సమన్వయ కమిటీలు, నోడల్ అధికారులతో సీజర్ నిర్వహణ, ఖర్చుల వివరాలు, ఆడిటింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బరిలో ఉన్న వారి తుది జాబితా ఖరారైన దృష్ట్యా తనిఖీలు ముమ్మరం చేయాలని, సాధారణ పౌరులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం అన్నారు. ఎన్నికల కమిషన్ కళ్లు, చెవులు, నోరుగా పని చేస్తున్న ఎన్నికల సిబ్బందిపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఖర్చులను అభ్యర్థుల ఖాతాలకి చూపడంలో నిస్పక్ష పాతంగా ఎన్నికల సిబ్బంది వ్యవహరించాలని, అభ్యర్థులు చేస్తున్న ప్రచార ఖర్చులు, బహుమతుల పంపిణీ, ఇతర ఖర్చులపై సమగ్ర దృష్టి పెట్టాలని సూచించారు. బ్యాంకుల నుంచి జరిగే అనుమానాస్పద నగదు లావాదేవీలు, భారీ మొత్తంలో జరిగే లావాదేవిలు, నగదు డిపాజిట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మద్యం అమ్మకాలు, స్టాక్ షాపులకు వెళ్ళే సరకు రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. పత్రికలు, ఛానళ్ళు, సామాజిక మాధ్యమాల్లో ఎన్నికల ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెంబర్లు ప్రచురణ, ప్రసారం జరిగేలా చూడాలని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాల ద్వారా ఇంటెన్సివ్ వాహనాల తనిఖీలు నిర్వహించడం, జిల్లా ఎక్సైజ్ శాఖలు ఎన్నికల సమయంలో ఇంటెన్సివ్ తనిఖీల ద్వారా మద్యం చెలామణిని నిరోధించడం , నగదు, ఉచితాలు , మద్యం పంపిణీని నిరోధించడానికి గట్టి నిఘా ఉంచాలన్నారు. అలాగే జీఎస్టీ సిబ్బంది పన్ను సంబంధిత ప్రయోజనం కోసం మాత్రమే తనిఖీ చేయవద్దని, ఓటర్లకు పంపిణీ చేయడానికి వస్తువులను పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడానికి జరిగే లావాదేవీలు కూడా తనిఖీ చేయాలని సూచించారు. సమావేశంలో సిపిఓ ప్రసన్న లక్ష్మి, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ రాణి మోహన్, డీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్న కేశవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్య కిరణ్, ఎస్ఈబి అడిషనల్ ఎస్పీ డి గంగాధరం, ఎక్సైజ్ ఈఎస్ సుబ్బారావు, తదితర అధికారులు హాజరయ్యారు.

ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సమూన్ పీవోలు, ఏపీఓలను ఆదేశాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం/ఎచ్చెర్ల: సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సమూన్ పాల్గొన్నారు. మంగళవారం శ్రీకాకుళం నియోజక వర్గానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, అలాగే ఎచ్చర్ల నియోజకవర్గానికి సంబంధించి వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న పి.ఓలు, ఎపిఓల శిక్షణా తరగతులలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సమూన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులపై ఉందన్నారు. తొలుత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై మాదిరి పోలింగ్ ఎలా నిర్వహించాలో స్వయంగా వారి చేతుల మీదుగా తెలుసుకోవాలన్నారు. మాదిరి పోలింగ్ చేశాక ఆ స్లిప్పులను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనంతరం సిఆర్‌సి (క్లోజ్ రిజల్ట్ క్లియర్) తప్పనిసరిగా చేసిన తర్వాతనే సాధారణ పోలింగ్ మొదలు పెట్టాలన్నారు. పోలింగ్ జరిగే సమయంలో ఈవీఎంలు మొరాయిస్తే ఏమి చేయాలో ప్రతి ఒక్క పిఓ, ఏపీఓకు తెలియాల్సి ఉందన్నారు. ఈవీఎంలో ఒక ఓటు పడిన తర్వాత ఏదైనా సమస్య తలెత్తితే రెండో ఈవీఎంను వినియోగించాలని పోలింగ్ పూర్తయిన పిదప మొదటి ఈవియం తో పాటు రెండో ఈవీఎంను కూడా రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాల్సిన బాధ్యత పిఓపై ఉందన్నారు. పోలింగ్ జరిగే సమయంలో అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే ఆ విషయం వెంటనే సంబంధిత సెక్టోరల్ అధికారికి, ఏఆర్‌ఓకు, రిటర్నింగ్ అధికారికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో శ్రీకాకుళం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సి హెచ్ రంగయ్య, ఎచ్చెర్ల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి లక్ష్మణరావు, ఏఆర్వోలు, సెక్టోరల్ అధికారులు పీవోలు ఏపీవోలు పాల్గొన్నారు.

కళింగవైశ్యులకు అండగా ఉంటా..

- వారి విశ్వాస పాత్రునిగా సేవాలందిస్తా.
- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ హామీ

విశాలాంధ్ర-అరసవల్లి: స్థానిక హోటల్లో మంగళవారం నిర్వహించిన కళింగవైశ్యుల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి గొండు శంకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తన సేవలకు గుర్తింపుగా టీడీపీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం కల్పించారని తెలిపారు. గతంలో రౌడీయిజాన్ని ప్రోత్సహించిన వైకాపా నాయకులు ఓటమి భయంతో తనపై బురద జల్లుతున్నారని, అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తన గ్రామంలో 300 గడపల్లో ఎవ్వరిని అడిగినా తానేంటో చెప్తారని స్పష్టం చేసారు. వైకాపా నేతల అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. కళింగ వైశ్యులకు టీడీపీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. గతంలో బీసీ జాబితాలో చేరుస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుని అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో బీసీలో చేర్చిన ఘనత టీడీపీ అధినేత చంద్రబాబుదే నన్నారు. ఓబీసీ చేర్చాలని ఎంతోకాలంగా పోరాటం చేస్తున్నారని, అదికూడా సకారం అయ్యేలా రామ్మోహన్ నాయుడుతో కలసి కృషి చేస్తానని హామీనిచ్చారు. నగరంలో వ్యాపారాలు ప్రశాంతంగా చేసుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తానని, ఎప్పుడు ఏఅవసరం వచ్చినా తక్షణమే స్పందించి తోడుగా ఉంటానని చెప్పారు. కళింగ వైశ్యుల విశ్వాసపాత్రునిగా సేవలు అందిస్తానని భరోసానిచ్చారు. సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకులు వరం కుటుంబం ఇటీవల టీడీపీలో చేరడం ఆనందదాయకమని, వారి చేరికతో పార్టీ మరింత బలపడిందని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము కానివ్వమని చెప్పారు. కూటమి అభ్యర్థులను బలపరచి రానున్న ఎన్నికలలో ఎంపీగా రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘ నాయకులు బోయిన గోవిందరాజులు, పైడిశెట్టి జయంతి, జామి భీమశంకర్, కోరాడ హరగోపాల్. కొరడా రమేష్, కోరాడ సర్వేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేసి కూటమి అభ్యర్థి ఎంజిఆర్‌ను గెలిపించుకుందాం

విశాలాంధ్ర-పాతపట్నం: అందరం కలిసికట్టుగా పనిచేసి పాతపట్నం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావును, శ్రీకాకుళం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందామని శ్రీకాకుళం జిల్లా టీడీపీ అధ్యక్షులు కలమట వెంకటరమణమూర్తి అన్నారు. మంగళవారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక కే ఎస్ ఎం ప్లాజాలో పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణమూర్తి, పార్లమెంట్ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి మామిడి గోవిందరావు హాజరయ్యారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు,క్లస్టర్ ఇన్చార్జీలు యూనిట్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు భారీగా హాజరయ్యారు. అందరం కలిసికట్టుగా పార్టీ నిర్ణయించినటువంటి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అందరూ ప్రమాణం చేశారు. ఈ సమావేశానికి ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు భారీగా హాజరయ్యారు.

కేంద్ర పాలకులతో కలిసి ప్రజలకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర పాలకులు

మేథావుల ఫోరం చైర్మన్ చలసాని శ్రీనివాస్

విశాలాంధ్ర-గార : ఆంధ్రులకు అన్యాయం చేస్తున్న కేంద్ర పాలకులతో రాష్ట్ర పాలకులు, రాజకీయ పార్టీలు దోబూచులాడడం శోచనీయమని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వని పార్టీలతో కొన్ని పార్టీలు పొత్తులు, మరికొన్ని పార్టీలు అంటకాగే వ్యవహారాలు అన్యాయమని మేథావుల ఫోరం చైర్మన్ చలసాని శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన మీడియా ప్రతిని ధులతో మాట్లాడుతూ పదేళ్ళ కేంద్రంలో అధికారంలో ఉండి ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా ఇవ్వని బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడం అన్యాయమన్నారు. ఐదేళ్ళ రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్ సైతం అంశాల వారీగా బిజెపికి మద్దతుఇస్తూ ఉన్నారని, ఇలాంటవన్నీ ఆంధ్రా జనానికి నాశనం చేయడానికే అన్నారు. రానున్న ఎన్నికల్లో ఇటువంటి పార్టీలను ఓడించి ఇండిపెండెంట్లకు మద్దతు పలకాలని, ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్యాకేజీకి అనుకూలంగా స్పందించే చిన్న చిన్న పార్టీలకైనా మద్దతు పలకడం తప్పులేదన్నారు. విలేకరుల సమావేశంలో మేథావుల ఫోరం ఉత్తరాంధ్ర నాయకులు గొలివి నర్సునాయుడు తదితరులున్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి : జెడ్పీటిసి డా.ధర్మాన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్రంలో సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని, పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ గెలిపించాలని పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం ఆయన మండలంలో దూకులపాడు, బాలసీమ పంచాయితీల్లో దాసన్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ రానున్న ఎన్నికలు మంచికి, చెడుకి జరుగుతున్నవని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో వున్న ధర్మాన కృష్ణదాస్‌కు, శ్రీకాకుళం ఎంపిగా పోటీలో వున్న పేరాడ తిలక్‌కు అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూకులపాడు, వి.యస్.పురం పంచాయితీల సర్పంచ్‌లు, అల్లు అశిరినాయుడు, పుట్టా ఆదిలక్ష్మీ, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, బగ్గు రమణయ్య, పాగోటి గోవిందరావు, ఆరంగి శ్రీనివాసరావు, సురంగి నర్సింగరావు, బార్ల వేణుగోపాలరావు, బొబ్బాది ఈశ్వరరావు, యాబాజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మే నెల పింఛన్లు బ్యాంక్ ఖాతాకు బదిలీ

విశాలాంధ్ర-కవిటి: మే నెలకు సంబంధించిన సామాజిక భద్రత పింఛన్లను ఆధార్ లింక్ ఉన్న బ్యాంక్ ఖాతాకు జమ చేయబడతాయని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డీజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీబీటీ ద్వారా 9280 మందికి లింక్ చేయబడి ఉందని చెప్పారు. బ్యాంక్ లింక్ లేని 2398 మందికి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ద్వారా ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. పింఛనుదారులెవరూ సచివాలయం వద్దకు రాకూడదని, సచివాలయ అడ్మిన్ లేక వెల్ఫేర్ సెక్రటరీ పింఛనుదారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శివాజీ పాణిగ్రహి, ఏపిఎం గోవింద్ పాల్గొన్నారు.

కార్మికులకు కష్టాలు పోవాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ గాజులు కొల్లివలసకు చెందిన సైకత శిల్పి గేదెల హరికృష్ణ సంగమేశ్వర కొండ వద్ద వేసిన కార్మికుడే సైకిత శిల్పం పలువురుని ఆకర్షించింది. తమ రక్తాన్ని చెమట బిందువులుగా మార్చి ఉత్పత్తిని సృష్టిస్తూ సంపదను సృష్టిస్తున్న కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సైకిత శిల్పం వేసినట్లు హరికృష్ణ తెలిపారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి...

విశాలాంధ్ర-అరసవల్లి: దేశంలో ఏర్పడిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని, శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేడాడ వర మేశ్వర రావు ప్రజలను కోరారు. మంగళవారం ఇందిరా విజ్ఞాన భవన్లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీకి మద్దతు ఇస్తున్న టీడీపీ, జనసేన పార్టీలను ఓడించాలన్నారు. జిల్లాలోని ఒక పార్లమెం ట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ లో ఉన్నారని, అన్నివర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కృషిచేసిన పార్టీ కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. ఉద్దానం కిడ్నీ రోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్మించిన పరిశోధన కేంద్రంలో పరిశోధకులే లేరని విమర్శించారు. మత్స్యకారులకు జీవనాధారమైన కోల్డ్ స్టోరేజ్ నిర్మించకుండా పోర్ట్ నిర్మాణాలని చెప్పి మాత్స్యకారుల జీవన విధానంపై దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఎన్నికల ప్రచారంలో గిరిజన కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామంటూ గిరిజనుల ఓట్ల కోసం మాయమాటలు చెబుతున్నారని, వారి మాటలు నమ్మవద్దని సూచించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు మోడీ వద్ద రాష్ట్ర భవిష్యత్‌ను తాకట్టుపెట్టి ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార ఫేజ్-2 ఆఫ్‌షోర్ రిజయర్వాయర్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, జీడి పంటకు మద్దతు ధర ప్రకటించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఇప్పటికీ జిల్లా వలస జిల్లాగానే కొనసాగుతోందని, ఇండియా కూటమి రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్ర హక్కులను సాధించుకోవచ్చున్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు కూటమితోనే సాధ్యమని అన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని, బీజేపీతో అంటకాగుతున్న రాజకీయ పార్టీలను బుద్ధి వచ్చేలా ఈ ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కాంగ్రెస్ నాయ కులు దేశెల్ల గోవింద మల్లిబాబు, అంబటి కృష్ణ, రెల్ల సురేష్, కేవీఎల్ ఎస్ ఈశ్వరి పాల్గొన్నారు.

పిల్లలు ఉండేది వీధుల్లో కాదు... బడిలో

విశాలాంధ్ర-పొందూరు: బడి ఈడు పిల్లలంతా పాఠశాలల్లో ఉండి చక్కనైన చదువులతో విద్యావంతులు కావాలని కోరుకోవాలని పొందూరు ప్రాథమిక పాఠశాల 1 ఉపాధ్యాయ, విద్యా కమిటీ బృందాలు ఇంటింటా మోటివేషన్ తనదైన శైలిలో ప్రజలను ఆకట్టుకునే రీతులో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మండుటెండలు సైతం లెక్కచేయకుండా దళితవాడలో ముమ్మారంగా మోటివేషన్ నిర్వహిస్తున్నారు. పిల్లల తల్లిదండ్రులకు నమ్మకం గా నేటి కాలంలో విద్య ఎంత అవసరమో విపులంగా తెలియజేస్తూ పిల్లల పేర్ల నమోదు ప్రక్రియ తయారు చేస్తున్నారు. మట్టిలో మాణిక్యాలు ఉన్నట్లు పేద బడుగు వర్గాల్లో పిల్లలను మేధావి వర్గాలుగా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వ పథకాలు అందిస్తున్న దృశ్య మీ బిడ్డ చదువుకునే వాడు కావాలని కోరుకోవడం అవసరమని పేరెంట్స్ విడమరిచి మోటివేషన్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్, టీ.శ్రీనివాసరావు, అనకాపల్లి సోమశేఖర్, ఆర్.రాజేష్, జి. అరుణ్ కుమారి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కాళ్ల శ్రావణి తో కూడిన బృందం పాల్గొన్నారు.

ఉపాధి పని కల్పించండి... కూలీల వేడుకోలు

- పని తక్కువ మస్తర్లు ఎక్కువ... - ఈసి చేతివాటం... - ఆందోళనలో కూలీలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఉపాధి పని కల్పించా లంటూ కూలీలు రోడ్డెక్కారు. ఇటీవల ప్రభుత్వం ఎన్ ఆర్ ఈ జి యస్ ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడం కోసం స్థానికంగా పనులను ఎంపిక చేశారు. అయినప్పటికీ ఆ ప్రాం తంలో పనులు కల్పించడం లో ఉపాధి అధికారులు వివక్షత చూపుతున్నారని ఆవేదన చెందుతున్నారు. పెద్ద జొన్నవలస దరిలో చెరువులు, పంట కాలవలు పనులు చేయవలసి ఉన్నప్పటికీ కావాలనే తాళ్లవలస చెరువుకు పని చేసేందుకు వెళ్లాలంటూ ఉపాధి అధికారులు చెప్ప దంతో వృద్ధులు ఈ ఎండకి జడ్సి ఇబ్బంది పడుతున్నారు.

ఈసీ చేతివాటం... ఉపాధి పనులు కనిపించడంలో ఉపాధి అధికారి ఈ సి తన చేతివాటాన్ని ప్రదర్శి స్తున్నారని కూలీలు ఆరోపించారు. చిన్న జొన్నవలస వద్ద ఎల్ కాలువ పనులు చేపట్టినప్పుడు అదనపు మస్తర్లు వేసుకు ని కనీస కూలి గిట్టుబాటు కాలేదని అంతే కాకుండా కొంతమందికి వేరే ప్రాంతంలో పనులు చేయకుండానే మస్తర్లు వేసి ఈసీ తన చేతివాటాన్ని ప్రదర్శించారని విమ ర్శించారు. పని తక్కువ కూలీలు ఎక్కువ మంది అయినారు అంటూ అధికారులు సమర్థించు కుంటున్నారు అని అన్నారు. తాళ్లవలస రామన్న చెరువుకు వద్ద పనులు కల్పిస్తామని చెప్పడంతో కూలీ లు ఆవేదన చెందుతున్నారు. జొన్న వలస గ్రామానికి చెందిన 115 మంది కూలీలు ఉన్నామని స్థానికంగా గుండు వాని కర్ర, గొంటివాని కాలవ, గుంటి వాని కాలవ, నరసన్న కర్ర, సాగునీరు అందిం చే పొలంబట్టిలు వున్నాయని వారు వివరించారు.ఆ ప్రాంతాల్లో కల్పించాలని అధికారులను కోరారు.

పలాసకు 200 వీల్ చైర్లు

విశాలాంధ్ర-పలాస: మే13 తేదిన జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా వృద్ధులు, వికలాంగులు ఓట్లు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేందుకు ముందస్తు చర్యగా పలాస నియోజకవర్గానికి 200 వీల్ చైర్లు వచ్చాయని పలాస ఎంపీడీవో మెట్ట వైకుంఠ రావు తెలిపారు. పలాస మండలానికి 46, మున్సిపాలిటీకు 5, మందస మండలం 84, వజ్రపుకొత్తూరు మండలానికి 65 వీల్ చైర్లు వచ్చాయని తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా ఉన్నతాధికారులు వీల్ చైర్లు పంపించడం జరిగిందన్నారు.

పేరు మార్పుడమైనది

నక్క పార్వతి, W/o. బైరి అసిరినాయుడుతో కొన్నేళ్ల క్రితం వివాహమైనది. నక్క పార్వతి పేరుమీదన శ్రీకాకుళం మండలం, రాగోలు గ్రామం, రాగోలు బ్రాంచి పోస్టాఫీసులో RAPEA-2994782 (2) 2730852 (3) 2730926 (4) 2730980 (5) 2731028 (6) 2731067 (7) 2731103 (8) 2731128 (9) 2731202 (10) 2731300 పాల సీలు కలవు. బైరి ప్రమీల, W/o.బైరి అసిరినాయుడుగా పేరు మార్పుడమైనది. ఇక నుండి బ్యాంకు లావాదేవీలు, పోస్టల్, ఇతరత్రా ఆస్తి వ్యవహారాలకు ఈపేరును వినియోగించు కుంటున్నామని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాం.

ఇట్లు
బైరి ప్రమీల, W/o. అసిరినాయుడు
రాగోలు గ్రామం, పోస్టు,
శ్రీకాకుళం మండలం, జిల్లా, పిన్-532484

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **APPALARAJU SEEDIRI**
Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
Name of Election: **GENERAL ELECTIONS HOP/APLA – 2024**
Name of Constituency: **02 - PALASA ASSEMBLY CONSTITUENCY**

I, **APPALARAJU SEEDIRI** : (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Pending Criminal Cases		Details about cases of conviction for criminal offences		
	Name of Court	Case No. and Status of case	Section(s) acts concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	Not Applicable	33/2018 of Kasibugga PS -Pending-	143, 283, 341, 149 IPC	Not applicable	Doki Hareesh Issue Not Applicable
2	Not Applicable	133/2020 of Meliaputti -Pending-	188, 271, IPC	Not applicable Not applicable	Epidemic disease Act (Covid-19)
3	Not Applicable	115/2020 of RPF/Palasa -Pending-	145(b), 147, Railway Act	Not applicable Not applicable	Mob Trespassing Railway premise Not applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.
Note: (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in newspapers should be in font size of at least 12.

APPALARAJU SEEDIRI
YSRCP CONTESTING CANDIDATE,
NO.02, PALASA ASSEMBLY CONSTITUENCY

వైకాపా ప్రలోభాలను నమ్మొద్దు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : నియోజక వర్గంలో వైకాపా నేతలు ఓటమి భయంతో చేస్తున్న తప్పుడు ప్రచారం, బూటకపు శంకుస్థాపనలను నమ్మొద్దని మాజీ ఎంపీపీ గొండు జగన్నాథ రావు అన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం కరజాడలో చెరువు పనులను గొండు సింహాచలం, బలగ చిన్నవాడు, బలగ మురళి, ముద్దాడ ఆసిరినాయుడు, శిమ్మ నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించి ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. అన్ని వర్గాల వారి ఆర్థిక ఎదుగుదలకు సహకరించే సూపర్ సిక్స్ పథకాల గురించి అవగాహన కల్పించారు. మహి ళలు. రైతులు, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొం దించిన సూపర్ సిక్స్ తో బాబు ప్రజల భవిష్యత్తుకు భరోసానిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం.. రానున్న ఎన్నికల్లో కూటమికి మద్దతు నిచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గా గొండు శంకర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్ టీడీపీతోనే సాధ్యం : కూన రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్ర భవిష్యత్తు టిడిపి తోనే సాధ్యమని ఆమదాలవలస నియోజక వర్గ టిడిపి అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. మండలములోని పొన్నంపేట, రామచంద్రపురం, చవ్వాకులపేట, చిట్టివలస, గాజులు కొల్లువలస, పెద్ద జొన్నవలస, ఆర్ఆర్ కాలనీ, శ్రీహరిపురం, గోవిందపురం గ్రామాల్లో శంఖారావం కార్యక్రమంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే, అధికారం చేపట్టిన తర్వాత ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేస్తూ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన పెరిగి పోయిందని, కనీసం ప్రజల ఆస్తులను కూడా రక్షణ లేకుండా పోయిందని దుయ్యబట్టారు. ప్రజల ఆస్తులను దోచుకునేందుకు టైటి లింగ్ యాక్ట్ తీసుకొచ్చారని మండి పడ్డా రు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు అధికారం చేప ట్టిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను పక్కా ప్రణాళికలతో అమలు చేస్తామని అన్నా రు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయిన వెంటనే 3000 పింఛన్ ను 4000 రూపాయలు అందించడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు వస్తాయని నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చడం జరుగుతుందని అన్నారు. ఉద్యో గం రాణి యువతకు నిరుద్యోగ భృతి కల్పించిన ఘనత టిడిపికే సాధ్యమని అన్నారు. రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి భారి నుండి రక్షించుకోవలసిన అవస రము ఆసన్నమైందన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సంపద సృష్టించి ప్రజలకు పంచుతామన్నారు. వైసిపి నాయకులు చేతకాని పాలనతో రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొందని అన్నారు. వైకాపా పాలన వస్తే ప్రజల ఆస్తులను కూడా తాకట్టు పెట్టి పరిపాలన సాగిస్తాడని అన్నారు. విజ్ఞులైన వాటర్ లో రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి అయిన నన్ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత టిడిపి హయాంలో నియోజవర్గంలో అభివృద్ధి, సంక్షేమం, అందించానని, నీతివంతమైన పాలన అందించానని వివరించారు. ఇక్క దున్న ప్రజా ప్రతినిధి దాచుకోవడం, దోచు కోవడం తప్ప నియోజవర్గం అభివృద్ధికి ఏమాత్రం పట్టించుకో లేదని ధ్వజమె త్తారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయ కులు పేడాడ రామ్మోహన్రావు, బిజెపి నాయకులు పేడాడ సూరప నాయుడు, మండల నాయకుడు తమ్మినేని చంద్ర శేఖర్, నూకరాజు, సనపల ఢిల్లీ శ్వర రావు, ఎండ అప్పలనాయుడు, తమ్మి నేని అమర్నాథ్, నాని, గొండు రవి, జోగి చంద్రశేఖర్, భాస్కరరావు, స్థానిక నాయకులు కోటేశ్వరరావు, గుజ్జల జగదీశ్వరి, లక్ష్మణరావు, ఎడ్ల బాలకృష్ణ, మోకాళ్ళ మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - మందస : మండలంలో మూలిపాడు గ్రామానికి చెందిన 30 మంది యువకులు, బంజువసాయి గ్రామానికి చెందిన 15 మంది యువకులు మంగళవారం టీడీపీలో చేరారు. వీరిని పలాస టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బావన దుర్యోదన, లింగరాజు, నారాయణరావులు పాల్గొన్నారు.

వైసీపీలోకి చేరికలు పర్వం

విశాలాంధ్ర - మందస : మండలంలో వైఎస్ఆర్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుంది. మండలంలో కొంకడాపుట్టి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్ఆర్ పార్టీలో చేరారు. వీరిని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సవర చంద్రమ్మ, క్లస్టర్ ఇన్చార్జీ నాగేశ్వర బృందావనం, డొంబూరు, కిశోర్, సీమన్లు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులకు పాట్లు... పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - పలాస : ఎన్నికల అధికారులకు పాట్లు తప్పడం లేదు. శిక్షణకు వచ్చిన ఉపాధ్యాయులకు భోజనం అందక ఇబ్బందులు పడ్డారు. శిక్షణ కేంద్రం వద్ద పూర్తి స్థాయిలో తాగునీరు ఏర్పాటు చేయక పోవడంతో అవస్థలు పడుతున్నారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో శనివారం పిఓలు, ఎపిఓలకు మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణకు ఇతర మండలాల నుంచి పిఓలు, ఎపిఓలుగా సుమారు 700 మంది పాల్గొన్నారు.

అయితే ఇరుకు గదుల్లో కూర్చో పెట్టి ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ ఇస్తుండగా ఉక్కపోతతో ఉపాధ్యాయులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. మరోవైపు వేసవి ఎండలో తాగునీరు ఏర్పాటు చేయడం లేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో సుమారు 100 మందికి భోజనం అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శిక్షణకు ఎంత మంది వస్తున్నారో ముందుగా తెలుసుకొని భోజనం తీసుకురావాలి. కానీ తీసుకువచ్చిన భోజనం విడతలు విడతలుగా తీసుకు రావడంతో చాలా మందికి భోజనం అందలేదు. విషయం తెలుసుకున్న ఆర్డీవో భరత్ నాయక్ పాఠశాలకు వద్దకు చేరుకుని ఉపాధ్యాయులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఉపాధ్యాయులు ఇలా అయితే నేడు జరిగే శిక్షణ కార్యక్రమానికి హాజరు అయ్యే పరిస్థితి లేదన్నారు. దీని పై ఆర్డీవో స్పందించి అటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఉపాధ్యాయులు శాంతించారు. ఆర్డీవోతో పాటు తహశీల్దార్ ఎస్ ఎస్ వి ఎస్ నాయుడు రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

గాంధీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - పొందూరు : ఆమదాలవలస నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి సువ్వారి గాంధీ మంగళవారం ఇంటింటా భారీ ఎత్తున జన సమూహం మధ్య ప్రచారం నిర్వహించారు. మేజర్ పంచాయతీ పురవీధుల్లో గాంధీ అనుచరులు మామ అల్లుళ్ళ కుటుంబ పాలనపై అమదాల వలస నియోజకవర్గాన్ని ఆస్తులుగా భావించి దోచుకు తింటున్నారని ప్రజల మధ్య గలమెత్తి నినాదాలు చేశారు. కుటుంబ పాలన సాగిస్తున్న వై నాన్ని వివరిస్తూ ఎన్నాళ్లీ కుటుంబ పాలన ఇకనైనా మేలుకో ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పండని పురవీధుల్లో బహిరంగంగా ప్రచారం చేస్తున్నారు. వీధి వీధుల్లో దారి పొడవునా అభిమానులు జై గాంధీ జై జై గాంధీ అంటూ నినాదాలు మార్మోగాయి. ఇంటింటా గాంధీ నుదుటిపై మహిళలు విజయ తిలకం దిద్ది కర్పూర హారతులు అర్పించారు. మాజీ ఎంపీపీ సువారి దివ్యతో కూడిన మహిళలు హుషారుగా ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. చిరునవ్వుల పలకరింపులుతో ఓటర్లను ఆకట్టుకున్నారు. ఎంపీపీగా ఉన్న పరిచయాలను ఇంటింటా ప్రచారంలో భాగంగా కలసి ఆప్యాయత అభిమానాలను చూరగోన్నారు. ఈ ఎన్నికల ప్రచార జాతరలో తమ్మినేని విజయ్ కుమార్, రాపాక మాజీ ఎంపీటీసీ గజాల సూర్యారావు, మేజర్ పంచాయితీమాజీ సర్పంచ్ ప్రతినిధికోరుకొండ విజయ్ కుమార్,కొంచాడ ఉప సర్పంచ్ చింతాడ శివకుమార్, వండన అప్పన్న, వార్డు సభ్యులు గంగిరెడ్ల శివ, వి.అప్పలనాయుడు, మొదలవలస మధులతోపాటు వందలాదిమంది అభిమానులు పాల్గొన్నారు.

దళితులంతా ధర్మాన వైపే
శ్రీకాకుళం నియోజకవర్గంలో ప్రసాదరావుకే మద్దతు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : దళితులంతా ధర్మాన ప్రసాదరావు వైపు చూస్తున్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో ఆయన వెంట నడిచేందుకు సిద్ధమయ్యారు. దళితవాడలను ప్రత్యేక పంచాయతీలు చేస్తామని వైసీపి అధినేత జగన్మోహన్ రెడ్డి 2024 మేనిఫేస్టోలో ప్రకటించడంతో దళితులలో హర్షాతీరేఖాలు వ్యక్త మవుతున్నాయి. ఈ నేపథ్యంలో తమకు మేలు చేసే వారికి అండగా నిలవాలని దళితులంతా నిర్ణయించుకుంటున్నారు. వైసీపి మేనిఫేస్టోలో దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు చేస్తామని ప్రకటించడంతో శ్రీకాకుళం నియోజకవర్గంలోని ధర్మాన ప్రసాదరావు కార్యాలయంలో దళిత సైన్యం అంతా కలుసుకుని ఆయనకి కృతజ్ఞతలను తెలియజేసారు. జై భీమ్, జై జగన్, జై ధర్మాన నినాదాలతో దళిత యువకులంతా క్యాంపు కార్యాలయంలో హోరెత్తించారు. శ్రీకాకుళం నియోజకవర్గంలోని శ్రీకాకుళం టౌన్ ,రూరల్ ,గార మండలాల నలుమూలల నుంచి దళిత యువకులు ,యువ ఓటర్లు పెద్ద సంఖ్యలో మంగళవారం పెద్దపాడులోని ధర్మాన ప్రసాదరావు క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టోలో దళితవాడలను ప్రత్యేక పంచాయతీలు చేస్తామని ప్రకటించడం,గతంలో ధర్మాన ప్రసాదరావు సైతం దళితవాడలు ప్రత్యేక పంచాయతీలు చేయడానికి మద్దతు తెలియజేయడంతో దళిత యువకులు ,విద్యావంతులంతా ఆయనకి మద్దతుగా నిలవాలని నిర్ణయించుకున్నారు. క్యాంపు కార్యాలయానికి చేరుకున్న యువకులు అంతా కూడా తామంతా జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ,ధర్మానకి అండగా నిలుస్తామని ముక్తకంఠంతో స్పష్టం చేశారు. ధర్మాన ప్రసాదరావుకి వారంతా జై కొట్టారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ధర్మాన ప్రసాదరావుతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంధవరపు సూరిబాబు,మామిడి శ్రీకాంత్ ,మెంటాడ స్వరూప్ ,గోరు అనిత ,కంఠ వేణు,బలగ ప్రకాష్,విజయ్ భాస్కర్ ,తదితరులంతా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోణార్క్ శ్రీను, ఊన్న నాగరాజు,వైశ్యరాజు మోహన్ ,అంధవరపు రమేష్ , మండవల్లి రవి, శ్రీనివాసరెడ్డి ,భైరి వెంకటరమణ పాల్గొన్నారు.

ఎంపీ రామ్మోహన్‌నాయుడుకి ఓటు అడిగే హక్కు లేదు
రాష్ట్ర మంత్రి డా. సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : జిల్లా నుండి రెండు సార్లు పార్లమెంట్ కు పంపిస్తే ఎంపీ రామ్మోహన్ నాయుడు ఈ జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని, ఈ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు రామ్మోహన్ కు లేదని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం పూండి, గోవిందపురం, ఉద్దానం గోపినాథపురం, కంబాలరాయుడుపేట, పిఎం పురంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల ఎంపీ పదవీ కాలంలో చేసింది ఏమిటో చెప్పాలన్నారు. పార్లమెంట్ లో అత్యంత అసమర్థ ఎంపీ రామ్మోహన్ నాయుడే అని ధ్వజమెత్తారు. రామ్మోహన్ అంటే ఒక అద్దె మైక్ అని ఎద్దేవా చేసారు. రైల్వేస్టేషన్ లో ఇనుము కుర్చీలు వేయడానికి మాత్రమే పని చేసారని దుయ్యబట్టారు. ఓట్లు అని గ్రామాలకు వస్తే ఏదీ నీ అభివృద్ధి అంటూ నిగ్గతీసి నిలదీయాలని కోరారు. తాత, తండ్రుల పేర్లు చెప్పుకొని రాజకీయాలు చేయడం కాదు 60 ఏళ్ల గౌతు పాలనకు, 60 నెలల వైసీపీ పాలనపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఉద్దానంలో కిడ్నీ మహమ్మారి తో పిట్టల్లా రాలిపోతుంటే టీడీపీ పాలనలో బాధ్యత తీసుకున్నార అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో నాన్ లోకల్ అవసరం లేదు. మన ప్రాంతం మనమే పాలించుకుందాం. గౌతు కుటుంబం తమ పాలనా కాలంలో సొంత ఆస్తులు పెంచుకోవడమే తప్ప ప్రజలకు చేసిన మంచి ఏమైనా ఉందా అన్నారు. వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మన మనిషి. మన ఎంపీ అభ్యర్థి ని మనం గెలిపించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు హనుమంతు వెంకటరావుదొర, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాస్, జడ్ పి వైస్ చైర్ పర్సన్ పాలిన శ్రావణి, ఎంపీపీ ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు,వైఎస్ఆర్సీపీ యువ నాయకుడు పాలిన ఉమామహేశ్వర రావు సర్పంచ్‌లు పాలిన రమ్య, కర్ని శ్రీను, వంక చిరంజీవి, దున్న బాలరాజు, మామిడి భాస్కరరావు, కొల్లి భాస్కరరావు, చింత రాజు, క్లస్టర్ ఇన్ ఛార్జ్ మద్దిల హరినారాయణ, ఎంపీటీసి కారి వెంకటరావు, గొరకల విశ్వనాథం, గొరకల రామారావు తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే అభివృద్ధి సంక్షేమం : కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నగర పరిధిలోని 21వ డివిజన్లో ఇన్‌చార్జి పట్నాల పార్వతీశం, టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో గొండు శంకర్ పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని కర్రావీధి, న్యూ కాలనీ, భాకర్ సాహెబ్ పేట తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. నాడు చంద్రబాబు 200 రూపాయల పెన్షన్ను ఒక్కసారే రెండువేల రూపాయలకు పెంచితే, వెయ్యి రూపాయలు పెంచడానికి జగన్ కు అయిదేళ్లు పట్టిందని విమర్శించారు. అమ్మ ఒడి పేరుతో అమ్మలను మోసం చేశారని, రాష్ట్రంలో అక్క చెల్లమ్మలపై అకృత్యాలు జరుగుతున్నా పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. నగర వాసుల ఆశలను ఆవిరి చేసారని, స్టేడియం, ఆమదాలవలస రోడ్ నిర్మాణ పనులను అయిదేళ్లు అయినా పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేసారు. నోటిఫికేషన్ వచ్చేముందు అభివృద్ధి పనుల పేరుతో శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను మరోమారు వంచించేందుకు సిద్ధం అయ్యారని ఆరోపించారు. రాష్ట్రం, నగరం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. మోదీ. పవన్ కళ్యాణ్ సహకారంతో, సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమాంధ్ర ప్రదేశ్‌గా రాష్ట్రాన్ని చంద్రబాబు నిలుపుతారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా రామ్మోహన్ నాయుడు. ఎమ్మెల్యే గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, కవ్వడి సుశీల, బాసిన వెంకటేష్, లొట్టి సూరిబాబు, వివిధ డివిజన్ల ఇంచార్జిలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వంతోనే బీసీ సాధికారిత

విశాలాంధ్ర - పలాస : తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతోనే బిసి సాధికారిత సాధ్యమని పలాస టీడీపీ అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయం లో నగర సాధికార సమితి నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శిరీష మాట్లాడుతు రాష్ట్రంలో బిసిలకు పూర్తిగా అన్యాయం జరిగిందని ఉదహరించారు. ప్రత్యేక కార్పోరేషన్ లు పెట్టినా ఒక్క పైసా కూడా విడుదల చేయకుండా వాటిని నిర్వీర్యం చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. అనంతరం గోడపత్రికలను ఆమె విడుదల చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ పిండి రామారావు, జిల్లా అధ్యక్షుడు గుర్రం నూకరాజు, నక్కా రామచంద్రుడు. పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..
అభ్యర్థి మజ్జి త్రినాథ్ బాబు

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసిందని కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాథ్ బాబు అన్నారు.మంగళవారం పలాస లేబర్ కాలనీ, సాయిబ్ కాలనీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇస్తే పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో పారిశుధ్యం అధ్వానంగా తయారైందన్నారు. వారానికి ఒకసారి నీరు సరఫరా చేయలేని పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యేగా గెలిపిస్తే పట్టణంలో నీరు సరఫరా చేస్తామన్నారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రైల్వే వంతెన పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కొర్ల హేమారావు చౌదరి, బద్రి సీతమ్మ యాదవ్, మజ్జి బాబురావు, బీన ఢిల్లీరావు,చలపతి, రఫికుల్లా మహమ్మద్ ఫరూక్ మహమ్మద్ పోలాకి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ కలయిక కలిసొచ్చేనా ?
కొత్తగా టీడీపీలో చేరిన నేతలకు సమావేశంలో దక్కని ప్రాధాన్యత

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ లు,యూనిట్ ఇన్చార్జి ల సమావేశం మంగళ వారం జరిగింది పార్టీ ఎంఎల్ఏ ,ఎంపీ అభ్యర్థులు మామిడి గోవిందరావు లు ఆ పార్టీ రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కలమట వెంకట రమణమూర్తి లు ముఖ్యులుగా ఈ సమావేశం కు హాజరైనారు అయితే ఈ సమావేశం కు ఇటీవల వైసీపీ పార్టీ నుండి టీడీపీ లో చేరిన కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు హాజరు అయినారు అయితే అయన్ని వేదిక పైకి పిలువలేదు అని అయన అనుచరులు ఆవేదన వ్యక్తంచశారు. లోతుగెడ్డ కు టీడీపీ లోకి వచ్చే కా ఆయన అనుచరులు ఎంపీటీసీలు ,సర్పంచ్లు , గ్రామ స్థాయి నాయకులు పలువురు వైసిపి ని వీడి టీడీపీ లో చేరారు ఇంతటి ప్రాధాన్యత గల నేత ను వేదిక పైకి ఆహ్వానించకపోవడం ఏమిటని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ అనుచర వర్గం విమర్శలు చేస్తున్నారు ఈ సమావేశం లో టిడిపి టిక్కెట్ ఆశించి నిరాశ పడిన మాజీ ఎంఎల్ఏ, ప్రస్తుత పార్లమెంట్ అధ్యక్షులు కలమట వెంకట రమణ మూర్తి అనుచరులు హడావిడి ఎక్కువగా కని పించింది పాతపట్నం టీడీపీ లో వర్గాలు లేవం టూనే పాత కొత్త, ఆ వర్గం ఈ వర్గం అనే తేడా లేకుండా అనే తేడా లేకుండా కలిసి కట్టుగా టీడీపీ అభ్యర్థులు విజయానికి కలిసి కట్టుగా పని చేయాలని ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రసంగం లో పిలుపునిచ్చారు.

తనిఖీలు పటిష్టంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సార్వత్రిక ఎన్నికల్లో డబ్బు మద్యం ప్రభావాలను నిరోధించడంతో పాటు సరిహద్దు ప్రాంతం ద్వారా నిషేదిత పదార్థాల రవాణాను అడ్డుకోవాలని జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక సూచించారు. మంగళవారం స్థానికంగా పర్యటించి ఎన్నికల నేపథ్యంలో చేపడుతున్న చర్యలపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.ఇమ్మాన్యుయల్ రాజుతో సమీక్షించారు. పురుషోత్తపురం సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన నిఘా కేంద్రాన్ని సందర్శించారు.

వైసీపీ హయాంలోనే అన్ని వర్గాలకు రాజ్యాధికారం
రాష్ట్ర మత్స్యకార సంఘ నాయకుడు శ్రీనివాసరావు

విశాలాంధ్ర - పలాస : వైసీపీ హయాంలోనే అన్ని సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు రాజ్యాధికారం అందించిన ఘనత వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో నేడు ఉన్న అన్ని పార్టీలు ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులకే టిక్కెట్లు కేటాయించడం జరుగుతుందని, వైసీపీ మాత్రమే బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అన్ని వర్గాలకు టిక్కెట్లు కేటాయించడం గెలిచిన తరువాత వారికి పదవులు అందించడం జరుగుతుందని రాష్ట్ర మత్స్యకార సంఘం నాయకుడు మూగి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ప్రగతి భవనంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ హయాంలో మత్స్యకారులకు అగ్రభాగాన నిలిపారని, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించడంతో జగన్ సహకారంతో మత్స్యకారులకు ఎంతో మేలు చేశారన్నారు. పలాస నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపారని, అన్ని సామాజిక వర్గాలకు జగన్ టిక్కెట్లు ఇచ్చి అసెంబ్లీలో వారి సమస్యలు గొంతెత్తేందుకు అవకాశం కల్పించారన్నారు. గౌతు శిరీషా పలుకులు బాగున్నా పనులు అధ్వాన్నంగా ఉంటాయని, వారి తాత, తండ్రిలకు 60 ఏళ్లు అధికారమిస్తే ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. పవన్ గత ఎన్నికల్లో అల్లుడు గిల్లుడు అన్నారని, ఇప్పుడు అల్లుడు మారిపోయాడా అని ప్రశ్నించారు. జనసైనికులకు పవన్ మూడు జెండాలు మోసే పని అప్పగించారే తప్పా టిక్కెట్లు ఎక్కడా కేటాయించలేదని, ఇతర పార్టీల నుంచి తెచ్చుకొని టిక్కెట్లు ఇచ్చారని అది జనసేన కాదని కాపుసేన అని అభివర్ణించారు. ఎన్నికల అనంతరం జనసేన కనపడే పరిస్థితి లేదని, అందుకోసం జనసైనికులంతా వైసీపీలో చేరాలన్నారు. కూటమి మూడు పార్టీల పొత్తని, వైసీపీ ప్రజలతోనే పొత్తు పెట్టుకుందని అన్నారు. అందుకే ఇక్కడ అప్పలరాజును గెలిపించి అక్కడ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరముందని, అందుకే వైసీపీని గెలిపించాలన్నారు.

సైకో పాలనను అంతం చేయాలి
ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలోని సైకో పాలనను అంతం చేయాలని ఉమ్మడి కూటమి టిడిపి అభ్యర్థి, బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని నారాయణవలస, పెద్ద కరగాం, చిన్న కరగాం, నర్సింగపల్లి, కంబకాయ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హడ్కో కాలనీకి చెందిన దంత శ్రీనివాసరావు, పెద్ద కరగాం గ్రామానికి చెందిన తోట రామారావు తదితరులు 20కుటుంబాలతో టిడిపిలోకి చేరారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి, రమణమూర్తి వారికి టిడిపి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి పెరుగుతున్న ధరలు పేద, మధ్య తరగతి కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని విమర్శించారు. చంద్రబాబు హాయంలో రాష్ట్రం సుభిక్షంగా వుంటుందని, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, శ్రీకాకుళం ఎంపి అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడును రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరగాం పంచాయితీ సర్పంచ్, వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రతినిధి, పంగ బావాజీనాయుడు, ఉప సర్పంచ్, తోట శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్, పంగ శ్రీరాములు, టిడిపి నాయకులు, తోట తవిటినాయుడు, శిమ్మ లక్ష్మణరావు, వెలమల కేశవరావు, శిమ్మ చంద్రశేఖర్, వెలమల సన్యాశిరావు, తోట మురళీకృష్ణ, డబ్బీరు కిషోర్ చంద్ పట్నాయిక్, రోణంకి కృష్ణంనాయుడు, తోట సీతారం పాల్గొన్నారు.

పలాస నియోజకవర్గంలో తెలీని అయోమయం...!

విశాలాంధ్ర - పలాస : సార్వత్రికలు ఎన్నికలు మరో 13 రోజులు ఉండడంతో పలాస అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ ఎత్తుగడలు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా కుల సామాజిక సమీకరణల పేరిట కుల సమరం మొదలైంది. ఇప్పటి వరకు అగ్నికుల క్షత్రియులు, మత్స్యకారులు, యాదవులు, కాళింగులు కుల సంఘాల పేరిట గతంలో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకొని తమ కులస్తుల అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అయితే ఈ పరిణామాలు ఎన్నికల నాటికి ఎటు వైపు దారి తీస్తాయోనన్న అంశాన్ని రాజకీయ పార్టీలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. ఈ కుల సామాజిక సమీకరణాలు వెనుక బలీయమైన రాజకీయ శక్తి ఉందన్న అనుమానాలు రాజకీయ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కుల సంఘాలు సమావేశాలు, కుటుంబ అచారలు సంప్రదాయాలకే పరిమితమయ్యాయి. కాని ప్రస్తుతం కుల పోరాటాలు చూస్తుంటే ఉహోకందని అంశంగా మారింది. ప్రస్తుతం కుల సమీకరణ పోరాటాలు రాజకీయ అధిపత్యం కోసం వారి ఉనికిని చాటుకునేందుకు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో పూర్వపు సోంపేట నియోజకవర్గంలో దివంగత నేతలు మజ్జి తులసిదాస్, మజ్జి నారాయణ, మజ్జి శారదాలు కాంగ్రెస్ తరుపున పోటీ చేసిన కాలంలో కాళింగ సామాజిక వర్గం ఓటర్లు వారికి చేయూతనివ్వకుండా గౌతు కుటుంబాలకే దశాబ్దాల తరబడి అందలం ఎక్కించినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. 2014 ఏడాదిలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కాళింగ కులానికి చెందిన వజ్జ బాబూరావు గెలుపునకు సహకరించకుండా గౌతు శివాజీకి సహకరించినట్లు తెలుస్తుంది. 2009లో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే జుత్తు జగన్నాయకులను గెలిపించారు. కాళింగేతర కులస్తులను గెలిపించినట్లు కాళింగ గ్రామాల్లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే అవగతమవుతుందని పరిశీలకులు అంటున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో కాళింగ సామాజిక వర్గానికి చెందిన మజ్జి తులసీదాసు తనయుడు మజ్జి త్రినాద్‌బాబు ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తుండడంతో ఆ కులస్తులు ఎవరికి అండగా ఉంటారో తెలియడం లేదు.

ఈ కుల నినాదం ఎన్నికల ఓటింగ్ సమయంలో ఎటు వైపు దారి తీస్తుందోనన్న వాదన రాజకీయ పరిశీలకుల్లో వినిపిస్తుంది. జెండా, ఏజెండాలు వేరైనా కాళింగుల్లో కొంతమంది ఉమ్మడి కూటమి అభ్యర్థి శిరీషా గెలుపునకు రాజకీయ వ్యూహాలు పన్నుతున్నట్లు అవగతమవుతుంది. ఏదిఏమైనా నియోజకవర్గంలో అన్ని కులాలు ఏకతాటిపైకి వస్తే పలాస నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారుతాయనడంలో అతిశయోక్తి లేదు. పలాస నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 11వేల ఓట్లు ఉండగా అందులో 70 నుంచి 75శాతం పోలింగ్ అయ్యే సూచనలుండడంతో నియోజకవర్గంలో స్వాతంత్ర అభ్యర్థులతో పాటు కాంగ్రెస్, సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్, జైయ్‌భారత్ పార్టీలతో పాటు టీడీపీ, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి శిరీషా, వైసీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజులు పోటీలో ఉండడంతో ఏప అభ్యర్థికి ఎన్ని ఓట్లు పోలవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ నియోజకవర్గం పరిస్థితిపై ప్రస్తుతం ఎవరు పూర్తిస్థాయిలో అంచనాలు వేయలేకపోతున్నారు.జైభారత్, కాంగ్రెస్ అభ్యర్థుల ఓట్లు చీలికతో ఏ పార్టీ అభ్యర్థి ఓడిపోతారయో తెలియని పరిస్థితి నెలకొంది.